ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126
Regd. No. H/SD-6.
ఉదయం *
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్	249 సెం. మీ. వరకు	సెం. మీ. 18	4.40
కంట్రాక్టు	250 సెం. మీ.	12 నెలలకు	3.30
కంపెనీ నోటీసులు, కోర్టు నోటీసులు			5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.			4.40
ప్యానల్స్, క్యాబినెట్			33.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు			27.50

(సర్కులర్డ్ చిత్ర ఆదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఇబ్బంది లేకుండా మంచి సర్వీసుకు
వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్
గ్రిల్స్ అండ్ విండోస్
తయారు చేయువారు:
శ్రీ వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
నెం: L మ్యాటోయిగూడ, సికిందరాబాద్
ఫోన్: 74878

సంపుటి : 14 సంచిక 131 * సికిందరాబాద్ 16—2—1974 శనివారం * 4 పేజీలు : 14 పైసలు

రాష్ట్రంలో విద్యాసంస్థల్ని పటిష్టంచేసే కార్యక్రమాలకు ప్రాధాన్యం

ఖమ్మంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం రజతోత్సవాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి వెంగళరావు సూచన

వేతనాలను విధి నిర్వహణకు ముడిపెట్టేతత్వం మానుకోవాలని అధ్యాపకవర్గానికి విజ్ఞప్తి

ఖమ్మం ఫిబ్రవరి 15

రాష్ట్రంలో ఇప్పుడున్న విద్యా సంస్థల్ని పటిష్టం చేసుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వాలనీ వాటికి తగిన సిబ్బంది భవనాలు పరికరాలు సమకూర్చి, విద్యా ప్రమాణాల పెంపుదలకై కృషి జరగాలనీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రజతోత్సవాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా చెప్పారు

ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తమ స్వంత జిల్లాయైన ఖమ్మంలో మూడు రోజుల పర్యటనకై వచ్చిన సందర్భంగా ఖమ్మం ప్రజలు నేతాయనకు మనస్వాగతం అందజేశారు.

65 పైబడ్డ వయస్సుగల శ్రీ జలగం వెంగళరావు తన గౌరవార్థం ఖమ్మం పట్టణంలో నిర్మించిన 52 స్వాగత ద్వారాల గుండా ముందుకు సాగుతుండగా ప్రజలు జయజయ ధ్వానాలు చేశారు.

విద్యా సంస్థలను పటిష్టం చేసుకోవడానికి కూడా ఒక కార్యక్రమం రూపొందించుకోవాలని ఆయన సూచించారు. ఐదవ పంచవర్ష ప్రణాళికలో ఇంకా పెద్ద పెట్టున విద్యా సంబంధమైన కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. విద్యాలయాల విస్తరణకూడా జరుగుతుంది. ఇంకా ఎక్కువ మందికి విద్యాభ్యాసం చేసి అవకాశాలు రాగలవు అని ఆయన అన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను, ఉచితమూ న్యాయ సమ్మతమూ ఐనంత మట్టుకు ప్రభుత్వ ఆర్థిక ఒత్తిడులకు లోబడి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమస్యలను నానబెట్టకుండా జాప్యం నివారించే కృషి చేస్తామని కూడా ముఖ్యమంత్రి చెప్పారు. ఉపాధ్యాయుల వేతనాల విషయంలో ప్రభుత్వానికి సానుభూతి ఉన్నదని ఆయన అన్నారు.

ఐతే, వేతనాలకు, ధర్మ నిర్వహణను ముడిపెట్టే మన సత్వం మానుకోవాలని ముఖ్యమంత్రి ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. మనకున్న సాధన సంపత్తి పరిమితమనీ, బిడ్డల సంఖ్య అపరిమితమనీ ఆయన వారికి గుర్తుచేశారు.

ఖర్చుకు తగిన ఫలితాలేవీ ?

మన రాష్ట్రంలో విద్యకు యేటా 70 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామంటూ, ఖర్చుకు తగిన ఫలితాలు వస్తున్నాయా? అని ఆయన ప్రశ్నించారు ఫలితాలు రాకపోవడానికి ఉపాధ్యాయులొక్కరే బాధ్యులు కారనీ, విద్యార్థులూ, విద్యార్థుల పెద్దలూ ప్రభుత్వమూ, ఇతరయాజమాన్య సంస్థలు కూడా దీనికి బాధ్యత వహించవలసి ఉంటుందనీ ముఖ్యమంత్రి అన్నారు ఉపాధ్యాయులలో చిత్తశుద్ధి అవసరమనీ, ఈ నాటి దేశ అవసరాలకూ, పరస్వామ్యానికీ అనుగుణంగా, మన సమాజంలో భారతమ్యాల్ని తొలగించే విధంగా మన విద్యా విధానం ఉపయోగపడాలని ఆయన కోరారు

సామాజిక పరివర్తనానికి విద్యసాధనం కావాలనే ఆశయంపై రజతోత్సవాల సందర్భంగా జరగబోయేగోష్ఠిని గురించి ప్రస్తావించి ముఖ్యమంత్రి ఇలా అన్నారు:

"ఈ నాడు అందరికి ఉద్యోగావకాశాలు విస్తరింప చేస్తున్నాము. సమాజంలోని బలహీన వర్గాలకు, ఇతరులతోపాటు సమానావకాశాలు కలగాలనే లక్ష్యంతో ఈ పని చేస్తున్నాం. కనుక విద్యా విధానం రూపొందించేటప్పుడు సమాజంలో వెనుకబడిన వారిని ముఖ్యంగా మనం దృష్టిలో పెట్టుకోవాలి వారు సాంఘికంగానూ, ఆర్థికంగానూ, వెనుకబడి ఉన్నారు. సాంఘికంగా వారు సమాన ప్రతిపత్తిపొందాలి ఆర్థికంగా వారు తమ జీవితాలను నిర్వహించుకుంటూ దేశ సంపదను పెంచగలగాలి అలాగే రాజకీయంగా వారు చైతన్యవంతులు కావాలి నీతిపరులు కావాలి. ఈ పరివర్తన విద్యద్వారా తప్ప మరొక విధంగా సాధ్యపడదు

విద్యావిషయకమైన ప్రయోగాలకు సంబంధించి ఉపయుక్తములు, ఆదరణ సాధ్యములు అయిన సూచనలు చేస్తే ప్రభుత్వం పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు అయితే అవి. వెచ్చించిన డబ్బుకూ, చేసిన కృషికీ సరియైన ఫలితం ఇవ్వాలన్నారు

క్రమశిక్షణారాహిత్యం

విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యాన్ని గురించి ప్రస్తావించి, పెద్దల ప్రవర్తన,

(మిగతా 8 వ పేజీలో)

కొచ్చిన్ రేవులో అత్యవసర పరిస్థితి

కొచ్చిన్. ఫిబ్రవరి 15 (పి టి ఐ.)

రేవులో సరుకు ఎత్తిదింపే కార్మికులు గత వారం రోజులుగా జరుపుతున్న 'పని వేగం తగ్గింపు' ఉద్యమం వల్ల నెలకొన్న పరిస్థితిని తట్టుకోనేనిమిత్తం కేంద్రప్రభుత్వ అనుమతిపై కొచ్చిన్ రేవులో అత్యవసర పరిస్థితి ప్రకటిస్తూ పోర్టుట్రస్ట్ చైర్మన్ ఎ కె కె. నంబియార్ నిన్న ఉత్తర్వు చేసారు.

ఆ ఉత్తర్వువల్ల లభించిన అధికారాల క్రింద సమోదుకాని కార్మికులను కూడా చైర్మన్ నియమించవచ్చు.

వేగంగా పనిచేసినందుకు ఇచ్చే అదనపు మొత్తాన్ని ఆపివేసిన కారణంగా కార్మికులు ఉద్యమం ప్రారంభించారు.

కొచ్చిన్ రేవులో ఈవిధంగా అత్యవసర పరిస్థితి ప్రకటించడం ఇదే ప్రథమం.

రేపు మద్రాసుకు ప్రధాని రాక

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 15 (పి.టి.ఐ)

పుదుచ్చేరికి వెళ్ళడానికై ఈనెల 17వ తేదీన ఇక్కడికి వస్తున్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి సంస్థానాధిపతి గెస్ నాయకుడు శ్రీ కె. కామరాజు స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంలో ఈ ఇద్దరు నాయకులను చూడడానికి విచ్చేసేవారు సౌకర్యం కోసం విమానాశ్రయంలో కొంతదూరం విరిడ్డరు తప్పులేని తీరులో ప్రయాణం చేసారు.

తరువాత శ్రీమతి గాంధీ హెలికాప్టరులో పుదుచ్చేరి వెళతారు. శ్రీ కామరాజుకూడా ఆమెతోటే ఉంటారు

వివిధ రాష్ట్రాల్లో జూనియర్ డాక్టర్ల నిరవధిక సమ్మె

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 15 (పి. టి. ఐ)

వేతనాల స్కేళ్ళు సవరించి, పర్యాయ నిబంధనలను మెరుగు పరచాలనే లక్ష్యాల సాధనకై జూనియర్ డాక్టర్ల అఖిలభారత సమాఖ్య పిలుపును పురస్కరించుకొని, దేశం వివిధ ప్రాంతాలలోని ప్రభుత్వ ఆస్పత్రుల జూనియర్ డాక్టర్లు నేటి నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు

మధ్యప్రదేశ్. రాజస్థాన్. తమిళనాడు, ఒరిస్సా, మరికొన్ని రాష్ట్రాలలోజూనియర్ డాక్టర్లు సమాఖ్య పిలుపుపై ప్రత్యక్షదర్శనం చేసేవారి పద్ధతిలో అమలుజరుపుతున్నారని సమాఖ్య ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఢిల్లీ, గోవా చండీగఢ్. పుదుచ్చేరి, అలీగఢ్, వారణాసి నగరాలలో సుమారు మూడు వేల మంది జూనియర్ డాక్టరు ఇదివరకే సమ్మె చేస్తున్నారు.

రెసిడెంట్ డాక్టర్లు హాస్టల్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు రేపు ఉదయం 7గంటల నుండి నిరవధిక సమ్మె ప్రారంభిస్తారు.

తమిళనాడు జూనియర్ డాక్టర్ల సమాఖ్య నిర్ణయం దృష్ట్యా నేడు సమ్మె ప్రారంభిస్తున్నారు

భోపాల్

భోపాల్‌లోని 10 ప్రభుత్వ ఆస్పత్రులలోని 250 మంది పైగా జూనియర్ డాక్టర్లు నిన్న అర్ధ రాత్రి నుండి సమ్మె ప్రారంభించారు.

యు. పి. లో కేంద్ర హోమ్ మంత్రి కారుపై రాళ్ళు

గోరఖ్‌పూర్, ఫిబ్రవరి 15 (పి.టి.ఐ)

మజిరామ్ నియోజక వర్గంలో ఎన్నికల సభలో ప్రసంగించడానికి కేంద్ర హోమ్ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నిన్న వెడుతుండగా ఆయన కారుపై విద్యార్థులు రాళ్ళు రువ్వారు. కారు అద్దాలు పగిలిపోయినవని పోలీసులు చెప్పారు.

అంబులెన్స్ వ్యాను పై కూడా విద్యార్థులు రాళ్ళు రువ్వగా డ్రైవరు, వ్యానులోఉండిన మరో వ్యక్తి గాయపడ్డారు.

ఈ సంఘటన తర్వాత శ్రీ దీక్షిత్ విమానంలో లక్నో వెళ్ళారు.

పుదుచ్చేరిలో ఎన్నికల పూర్తి

పుదుచ్చేరి:- ఇక్కడ లాస్‌పేట నియోజక వర్గంలో కాంగ్రెస్ డి. ఎం. కె. కార్యకర్తల మధ్య నేటి ఉదయం సంభవించిన ఘర్షణలో కాంగ్రెస్ కార్యకర్త ఒకరు కాల్పుల్లో సుమారు పది మంది గాయపడ్డారు.

మంత్రుల వ్యయంలో 30 శాతం కోత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

కేంద్ర ప్రభుత్వం మంత్రులందరి వ్యయంలోనూ 30 శాతం కోత విధించినట్టు తెలుస్తున్నది ఈవర్షా ద్వారాదాదాపు 6 వందల కోట్లు మిగులుతాయని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ తర్వాతనూ ప్రభుత్వం అమలు పరచవలసినదనీ, ఇదివరలోకూడా ఇట్టి చర్యలు తలపెట్టి ప్రయోజనం లేకపోయిందనీ రాజకీయవర్గాలవారంటున్నారు. ఇదివరలో నాలుగువందలకోట్లుమిగిల్చాలని ప్రయత్నిస్తే 200 కోట్లు మాత్రమే మిగిల్చే నిలుకలిగిందని వారన్నారు.

రాజ్యాంగ కమిటీ సిఫార్సుల దృష్ట్యా ఆదాయం పన్ను మినహాయింపు మొత్తాన్ని 6 వేలనుండి 7,500 రూపాయలకు పెంచుతారనే వదంతికి అంతగా ప్రాధాన్యంఇవ్వనవసరంలేదని వారు అభిప్రాయ పడ్డారు.

వాక్ జాతీయులను స్వదేశానికి చేర్చుకోవడంలో జాప్యం

భుట్టో ప్రభుత్వ వైఖరిపై భారత, బంగ్లాదేశ్ ఆందోళన: ఢాకా చర్చలపై సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 (పి టి ఐ)

బంగ్లాదేశ్ నుండి పాకిస్తానీయులను తరలించుకోవడంలో పాక్ ప్రభుత్వం జాప్యంచేయడంపట్ల భారత, బంగ్లాదేశ్‌లు ఆందోళన వ్యక్తంచేశాయి.

భారత విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్, బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి కమల్ హుసేన్‌ల మధ్య మూడు రోజులపాటు చర్చలు జరిగిన అనంతరం నేడు జారీ చేసిన సంయుక్త ప్రకటనలో పై విధంగా ఆందోళన వ్యక్తంచేశారు.

ఢిల్లీ ఒప్పందం ప్రకారం, ఆ పాకిస్తానీయుల తరలింపునకు సత్వరమే ఏర్పాట్లు చేసి పాకిస్తాన్ తన మాట నిలబెట్టుకోగలదని ఉభయ దేశాల విదేశాంగ మంత్రులూ ఆశాభావం వ్యక్తంచేశారు.

ఢాకాలో ఉన్న సమయంలో బంగ్లాదేశ్ ప్రధాని ముజిబ్‌తోకూడా శ్రీ స్వరణ్‌సింగ్ సమావేశమైనారు.

ఢిల్లీ ఒప్పందంలోని మిగతా అంశాలను కూడా చిత్తశుద్ధితో అమలుపరచడానికి పాకిస్తాన్ చర్యలు గైకొనగలదనికూడా ఉభయదేశాల విదేశాంగ మంత్రులూ ఆశాభావం ప్రకటించారు. ఆ ఒప్పందం ప్రకారం, ఇంతవరకూ రెండు లక్షలమంది స్వదేశాలకు వేరడంపట్ల వారు సంతృప్తి ప్రకటించారు.

దీనిగురించి స్థావరంలో సౌకర్యాల విస్తరణకు అమెరికా బ్రిటన్‌లు నిర్ణయించడంపట్ల ఉభయదేశాలూ ఆందోళన వ్యక్తంచేశాయి ఆ నిర్ణయంవల్ల హిందూ మహాసముద్రంలో వైరుధ్యాలు ఏర్పడుతాయనీ, దానిని శాంతి మండలంగా పరిగణించాలనే దానికి అది విరుద్ధమనీ ఉభయ దేశాల విదేశాంగ మంత్రులూ విమర్శించారు

ఉభయదేశాల మధ్య సన్నిహిత, స్నేహ సంబంధాలు మరింత పటుతరం కావడానికి శ్రీ స్వరణ్‌సింగ్ పర్యటన తోడ్పడగలదని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

భారతదేశం సందర్శించడానికి రమల్ హుసేన్‌ను శ్రీ స్వరణ్‌సింగ్ ఆహ్వానించారు. దానికి ఆయన అంగీకరించారు.

ఆర్థిక రంగంలో అభివృద్ధి దాత్యాల మధ్య సన్నిహిత సహకారం అవసరమని వారు ఉభయులూ పేర్కొన్నారు. త్వరలో జరగనున్న అభివృద్ధి దాత్యాల మండలి ఆ లక్ష్యసాధనా మార్గంలో దృష్టి కేంద్రీకరించగలదని వారు ఆశాభావం వ్యక్తంచేశారు.

ఆ తమిత అరబ్ దేశాల నుండి ఇజిప్టు సేనల ఉపసంహరణ, పాలస్తీనా ప్రజల న్యాయమైన హక్కుల పునరుద్ధరణ ప్రాతిపదికగానే పశ్చిమాసియా వివాద పరిష్కారం సాధ్యమని భారత బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రులు ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్థికచిక్కులుఉన్నప్పటికీ బలహీన వర్గాల సంక్షేమపథకాల అమలు

ఐదవ ప్రణాళిక లక్ష్యాన్ని పునరాలోచించేప్రసక్తి లేదని బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

గుంటూరు, ఫిబ్రవరి 15 (పి.టి ఐ)

సాంఘికంగా ఆర్థికంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం విషయంలో ఐదవ ప్రణాళిక లక్ష్యాలలో మార్పులకు అవకాశంలేదని కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి కె. బ్రహ్మానందరెడ్డి నేడు పేర్కొన్నారు.

రాష్ట్రపతి వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ మహాసభకు ప్రారంభోత్సవంచేసూ శ్రీ బ్రహ్మానందరెడ్డి బలహీనవర్గాలకు వివిధ సౌకర్యాలను కల్పించడానికి ఐదవ ప్రణాళికలో మూడువేలకోటి రూపాయలను ప్రత్యేకంచూపిన ఈ వర్గాలకు విద్య గృహవసతి సౌకర్యాలకల్పన సాంఘిక సంక్షేమ సాధనకు ఈ నిధులను వినియోగిస్తారని తెలిపారు.

ప్రభుత్వం ఆర్థిక క్లిష్టతలను ఎదుర్కొంటున్నా ఈ కార్యక్రమాల అమలుకు ఎట్టి అంతరాయాలు ఉండవని ఆయనఅన్నారు.

దేశం స్వాతంత్ర్యాన్ని పొందినప్పటికీ ఆర్థిక సామాజిక అసమానతల నిర్మూలనకు కాంగ్రెస్‌పార్టీ కంకణం కట్టుకున్నదని- ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఈ లక్ష్య సాధనకు పటుదలతో కృషిచేస్తున్నదని కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రిఅన్నారు.

అభివృద్ధి నిరోధక వర్గాలు బలహీన వర్గాల అభ్యున్నతిని అరికట్ట ప్రయత్నిస్తున్నాయని బలహీన వర్గాలకు సామాజిక న్యాయాన్ని ఆర్థిక సంక్షేమాన్ని సాధించడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

వెనుకబడిన తరగతులవారు తమసమస్యల పరిష్కారానికై ఇతరవర్గాలవారితో పోరాటాలకు దిగరాదని ఆందోళన ధోరణులను మానుకోవాలని గ్రూపుతత్వాలకు అతీతంగా వ్యవహరించాలని కేంద్ర మంత్రి సలహా ఇచ్చారు.

వెనుకబడిన తరగతుల సంక్షేమ వ్యవహారాలను చూడటానికి ప్రత్యేకంగా ఒక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలనీ కేంద్రస్థాయిలో రాష్ట్రస్థాయిలో కొత్తగా ఉద్యోగాలలోకి తీసుకొనడంలోను ప్రమోషనలోను రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్రవిధాన మండలులలో వెనుకబడిన తరగతులకు ఎక్కువ పాతినిధ్యాన్ని ఇవ్వాలని కోరుతూ తీర్మానాలు చేసింది.

వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ మసలయ్య తమ ప్రసంగములో కేంద్రప్రభుత్వ ఉద్యోగాలలో షెడ్యూలుకులాలు తెగలకువలె వెనుకబడిన తరగతులకు కూడా రిజర్వేషన్లు ఉండాలని కోరారు.

ఈ సభకు రాష్ట్రపతి అన్నిభాగాలనుండి పెద్దయెత్తున ప్రతినిధులు హాజరయినారు.

మందుపాతర పేలిన సంఘటనలో ఐక్యరాజ్య సమితిసైనికుల మృతి

జెరూసలేమ్, ఫిబ్రవరి 15 (ఎ.ఎస్.పి.)

మధ్య పాశ్చాత్యలోని ఐక్యరాజ్యసమితి సైనికదళాలకు చెందిన నక్షత్రమొకటి సూయెజ్ కాలువ దక్షిణ ప్రాంతంగుండా వెడుతుండగా ఆ ప్రాంతంలో నాటిన మందుపాతర పేలి ఇద్దరు సైనికులు మృతి చెందినట్టు, మరో ఐదుగురు గాయపడ్డట్టు మారివ్ వార్తాపత్రిక నేడు తెలిపినది

ఈ మందుపాతరను ఈజిప్ట్ నాటినట్టు ఆ పత్రిక ఆరోపించినది.

సనావాలో కర్ఫ్యూ విధింపు

ఇండోర్ ఫిబ్రవరి 15 (పి టి. ఐ)

ఇక్కడికి 80 కిలోమీటర్ల దూరంలోని జావరా కేంద్రమైన సనావా పట్టణంలో ప్రదర్శకులు దుకాణాలు లూటీ, తహసీల్ ఆఫీసు రికార్డుల దహనం, రాళ్ల రువ్వడం ఇత్యాది చర్యలకు పాల్పడిన సందర్భంగా ప్రదర్శకులను చెదరగొట్టడానికై పోలీసులు కాల్పులు జరిపిన అనంతరం నేడు సాయంత్రం 4 గంటల నుండి కర్ఫ్యూ విధించారు.

క్రాస్‌బార్ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీల లోపాలు త్వరలోనే తొలగింపు

గుంటూరు, ఫిబ్రవరి 15 (పి.టి ఐ)

క్రాస్‌బార్ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీలు పని చేయడంలో ఉన్న లోపాలను తొలగించడానికి త్వరలో చర్యలు తీసుకొంటానీ, ఈ యేడాది ఆఖరులోగా ఈ లోపాలు తొలగిపోగలవనీ కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఒరిస్సా పరిహద్దు ప్రాంతాలలో ఎన్నికల ప్రచార సభలకు హాజరై శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇక్కడికి వచ్చారు. వాతావరణం అక్కడ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నదని అయన చెప్పారు.

'ఇస్లామిక్ రాజ్యాల సభలో పాకిస్తాన్ నిగ్రహం ప్రదర్శించాలి'

విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ హితవు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 (పి. టి. ఐ)

లాహోర్‌లో జరుగనున్న ఇస్లామిక్ రాజ్యాల మహాసభను భారత ఉపఖండానికి సంబంధించిన సమస్యలను తిరగ తోడడానికి ఉపయోగించుకోవాలన్న దురాలోచనకు లోను కావద్దని విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు పాకిస్తాన్‌ను హెచ్చరించారు.

రాజాలో బంగ్లాదేశ్ నాయకులతో మూడు రోజుల పాటు సమాలోచనలు జరిపి తిరిగి వచ్చిన తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇస్లామిక్ రాజ్యాల మహాసభలో నిగ్రహంతో వ్యవహరించాలని పాకిస్తాన్ నాయకులకు హితవు చెప్పారు అటూ కాకుండా బాధ్యత విషయాలకు వక్రభాష్యాలు చెప్పి భారత దేశాన్నికాని, బంగ్లాదేశ్‌ను కాని అపఖ్యాతి పాల్జేయడానికి ప్రయత్నిస్తే ప్రతిక్రియ పూర్వకమైన విపరిణామాలేర్పడగలవని అయన హెచ్చరించారు. అంతేకాక ఉపఖండంలో సుస్థిరశాంతి సాధనా మార్గంలో అవరోధం ఏర్పడగలదని సర్దార్ స్వరణ్ సింగ్ అన్నారు

ఇస్లామిక్ రాజ్యాల శిఖరాగ్ర సభలో బంగ్లాదేశ్ పాల్గొనే అవకాశాల గురించి ప్రశ్నించగా అది బంగ్లాదేశ్ సంబంధించుకోవలసినదని అయన అన్నారు అయితే పాకిస్తాన్ బంగ్లాదేశ్‌ను గురించే తప్ప ఇస్లామిక్ రాజ్యాల మహాసభలో తాము పాల్గొనే ప్రసక్తి లేదని బంగ్లాదేశ్ నాయకులు స్పష్టంగా ప్రకటించారని అయన అన్నారు

ఈ సభకు హాజరవుతున్న ఇతర దేశాలకు కూడా పరిస్థితి తెలిసినదే కాబట్టి ఉపఖండంలో పరిస్థితులను చెడగొట్టే ఎట్టి ఆలోచనలకు ఆస్కారం మివ్వలేదని అయన తన ఆశాభావం వ్యక్తంచేశారు.

ఇస్లామిక్ రాజ్యాల సభ ప్రధానోద్దేశం ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా అరబ్బులకు సహకరించడమని ఇండియా మొదటి నుండి అరబ్బులను పూర్తిగా బలపరుస్తూనే ఉన్నదని పాలస్తీనా ప్రజలకు వారి న్యాయమైన హక్కులు లభించాలని కోరుతూనే ఉన్నదని శ్రీ సింగ్ అన్నారు.

కొన్ని అరబ్ దేశాలు బంగ్లాదేశ్ పాకిస్తాన్ మధ్య రాజీ కుదిర్చి బంగ్లాదేశ్ ఇస్లామిక్ రాజ్యాల సభకు హాజరయ్యేటు చూడడానికి యత్నిస్తున్నాయని ఒక విలేకరి చెప్పగా అరబ్ రాజ్యాలన్నీ పాకిస్తాన్‌పై ఒత్తిడి తీసుకురావాలి అని అయనఅన్నారు

హిందూ మహా సముద్రంలో అంగ్లో అమెరికన్. నౌకా స్థావరం ఏర్పాటుకు భారత ప్రభుత్వ వ్యతిరేకతను అయన పునరుద్ఘాటించారు.

(రేపు స్థావరాలేర్పాటు చేయడాన్ని

మిగతా 8వ పేజీలో)

ప్రత్యేక చికిత్సా సౌకర్యాలతో సంచార ఆస్పత్రులను ఏర్పాటుచేసే సూచన

ఆరోగ్య శాఖమంత్రి కె. రాజమల్లు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15

ప్రత్యేక చికిత్సా సౌకర్యాలు ఉండే సంచార ఆస్పత్రులను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తున్నట్టు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె రాజమల్లు తెలియజేసారు.

నల్గొండలో గత మంగళవారం నాడు ఒక శిశు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తూ ఆయన ఈ విషయం తెలియజేసారు.

నల్గొండ, ప్రకాశం జిల్లాలలో "హెపాటైటిస్" వ్యాధిని అరికట్టడానికి ఆ రెండు జిల్లాలలో నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించనున్నట్టు ఆరోగ్య మంత్రి చెప్పారు.

నల్గొండజిల్లా గ్రామాలలో, పిల్లలకు వయస్సుతో రాకుండా చూడడంకోసం అరకేంద్రాలను ప్రారంభించనున్నట్టు వైద్య శ్రీ కె. గంగారెడ్డికూడా ఈ సభలో ప్రసంగించారు.

ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎన్. ఆర్.వి.స్వామి చెప్పారు.

నీలోఫర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టరు వై.ఆర్.రెడ్డి మాట్లాడుతూ జిల్లాలలో ప్రతి రెండు నెలలకు ఒకసారి బాలల చికిత్సా శిబిరాలను నిర్వహించనున్నట్టు ప్రకటించారు.

మహిళాశిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి ఈ సభకు అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు

పంచాంగం

శనివారం, ఫిబ్రవరి 16

స్వస్తిశ్రీ శాంద్రమాన ప్రమాది నామ సంవత్సర మాఘ కృష్ణ దశమి రాత్రి గం. 11.01 నిఃలవరకు. తదుపరి ఏకాదశి శ్వేత మధ్యాహ్నం గం. 2-28 నిఃల వరకు. తర్వాత మూల వర్జ్యం గం. 11.28 నిఃల నుండి 1.24 నిఃల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము శ్రీకారంగ సంబంధ వివాహములకూ, ప్రయాణములకూ ఉద్యోగ ప్రవేశములకూ గృహారంభ యందు మార్పులకూ శుభము.

మా ధ్యా హ్నా సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకు గృహములు భూములు కొనుగోలు చేయుటకు బహిరంగ సభలకూ శుభము.

వ్యాపార రంగము:- వెండి బంగారములు, స్థానులు, షేరు ధర హెచ్చును మూలధనం మూసివేయుట, పతి, ఉనపనార, యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శనివారం, 16 ఫిబ్రవరి, 1974

క్యాబినెట్ కమిటీలు

కేంద్ర మంత్రివర్గంలో ఇటీవలి మార్పులూ, చేర్పులూ, శాఖల కొత్త సర్దుబాట్లూ-పిటి మూలంగా క్యాబినెట్ కమిటీలు పన్నెండింటిలోనూ చాలా వాటిని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారు పునర్ నిర్మించారు:- నాలుగు కమిటీలకు ప్రధాని గారే చైర్మన్:-రాజకీయకమిటీ, ఆర్థిక పాలసీ నిర్ణాయకకమిటీ, ఆర్థిక వ్యవహారాల సమన్వయ కమిటీ వైజ్ఞానిక — సాంకేతిక వ్యవహారాలకమిటీ వీటికి అత్యధిక ప్రాధాన్యం ఉండి గనుక ప్రధాని అధ్యక్షత వహించడం సహజం:-వాణిజ్య, వ్యాపార, ఉపాధి కల్పన ఇత్యాది ముఖ్యకమిటీలకుసైతం చైర్మన్లు వేరేఉన్నప్పటికి సమావేశాలకు శ్రీమతి గాంధీగారే తరచుగా అధ్యక్షత వహిస్తారు:- మొత్తం పన్నెండు కమిటీలలోనూ ఒక్క దానిలోనైనా శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారికి సభ్యత్వం లభించలేదు:- అదొక విశేషంగా భావించి ఊహల మాలికలల్లడం అనవసరమనిపిస్తుంది:- అగ్రశ్రేణి కాంగ్రెస్ నాయకుడైనప్పటికీ, ఆయన కేంద్రంలో కొత్తగా ప్రవేశించారు గనుక స్థిరపడటానికీ, నాలుగూ ఆకళించుకోడానికి కొంత సమయం పడుతుందన్న భావనవల్ల ఆయనకు ప్రధాని అధిక శ్రమ కలిగించలేదు:- బ్రహ్మానందరెడ్డిగారి ఉదంతంకంటె ఉమాశంకర్ దీక్షిత్‌గారికి రాజకీయ వ్యవహారాల కమిటీలో సభ్యత్వం లేక పోవడం గమనించదగినది:- కమిటీ లన్నింటిలోకి శక్తివంతమైనదీ, అధికారయుతమైనదీ రాజకీయ కమిటీ:- దాని విధి నిర్వహణలు ఇవి:- కేంద్ర, రాష్ట్ర సంబంధాల పరిశీలన, సౌరధ్యం:- శాంతి భద్రతలు, అంతరంగిక రక్షణ, సమ్యక్ పరిధిలో జాతీయ ఆర్థిక విధానాల అవలోకనం; వైదేశిక వ్యవహారాల సమీక్ష మాత్రమే గాక, ఆర్థిక కీలక వ్యవహారాలకు సంబంధించినంతవరకు వాటి పరిశీలన ఆమోదకు రూపకల్పన;- రక్షణవ్యవహారాల సమీక్ష:-అనగా కేంద్రప్రభుత్వానికి ఈ కమిటి గుండెకాయ వంటిది:- అటువంటి కేంద్ర హృదయంలో దీక్షిత్‌గారికి ఇంతవరకు చోటు దొరక్క పోవడం గమనించదగినది;- శాంతిభద్రతల చర్చల సందర్భంలో కమిటీకి ఆయనకూడా హాజరవుతారనేది విషయాంతరం.

రాజకీయ కమిటి సభ్యత్వంలో ప్రధాని ఎటు వంటి మార్పులూ చేయలేదు;-చైర్మన్ ప్రధాని:- సభ్యులు సర్వశ్రీ వక్రుద్దీన్ అలీఅహ్మద్, యశ్వంతరావు బల్వంతరావ్ చవాన్, జగ్‌జీవన్‌రామ్, స్వరణ్ సింగ్:- వీరందరూ ప్రధాని శ్రీమతి గాంధీగారికి అత్యంత సన్నిహితులైన అంతరంగిక సలహాదారులని భావించడం కూడా సరికాదు:- దీక్షిత్‌గారి దగ్గర హోమ్ మంత్రాంగంశాఖలన్నీ పూర్తిగాలేవు:- సెంట్రల్ ఇంటెలిజన్సూ, సి బి ఐ ఇత్యాది శాఖలన్నీ ప్రధానిగారి సెక్రటేరియట్ అజమాయిషీలో ఉన్నాయి:- ఐనప్పటికి సలహా సంప్రతింపుల విషయాలలో దీక్షిత్‌గారు ప్రధానికి అత్యంత సన్నిహితులనిఅభిజ్ఞులుఅంటారు హోమ్ మంత్రులు సాధారణంగా ప్రతి రాష్ట్రంలోనూ తమ ప్రాబల్యాల స్థావరాలను నిర్మించుకొంటారు:- శ్రీమతి గాంధీ హయాములో అలాంటి అవకాశం హోమ్‌మంత్రులెవరికీ రాలేదు:- ప్రాబల్య విస్తరణ మినహాయిస్తే దీక్షిత్‌గారు రాజకీయ చతురంగంలో మొదటి నుండి శ్రీమతి గాంధీగారికి పూర్తి సహాయం అందచేస్తూ 1969లో కాంగ్రెస్ చీలికనాటి నుండి అడుగడుగునా వ్యూహ రచనలో ప్రధానిగారికి తోడ్పడుతున్నారు:-1972-73లో ఆంధ్ర ప్రదేశ్ సమస్య పరిష్కార విషయంలో దీక్షిత్‌గారు అవలంబించిన పాక్షిక వైఖరి ప్రధానికి నచ్చలేదని మొత్తంపరిణామాల అనంతరం అభిజ్ఞులకు తెలిసింది:- ఏమైనప్పటికీ ఉత్తర ప్రదేశ్ ఎన్నికల ప్రచారవ్యూహాలను దీక్షిత్‌గారే స్వయంగా పర్యవేక్షిస్తున్నారు:- కేంద్రంలోని రాజకీయ సుడిగుండాలను అర్థం చేసుకోవడం కాకలుతీరిన వారికి సైతం చాలా కష్టం:- ఒక పట్టాన అవి బోధపడవు:-

కమిటీలను శ్రీమతి గాంధీగారు పునర్‌నిర్మించారు:- అంత వరకు బాగుంది:- కాని తద్వారా వెనుకటికంటె ఎక్కువ సత్ఫలితాలు రావాలి:- మొన్న జరిగిన మార్పులూ చేర్పుల అనంతరం కేంద్ర మంత్రిమండలి మొత్తం సభ్యుల సంఖ్య అరవైదాకా పెరిగింది:- భారతదేశం తరువిశాలమైనదికనుక అంతపెద్దదేశాన్ని పాలించడానికి కనీసం అరవై మంది మంత్రులైనా ఉండితీరాలని కొందరి మతం:- నిజమే కావచ్చు:- వైశాల్యాన్నిబట్టి మంత్రులు బహుళ సంఖ్యలోనే అవసరమవుతారుగానీ, కొన్నివేళల్లో సంఖ్యాబలమే అవరోధంగా పరిణమిస్తుంది:- ఒక అంకెదాటాక విలోమనిష్పత్తిలో పాలనా సామర్థ్యం ఉంటుంది:- చేయవలసిన పని మొత్తాన్ని శాస్త్రీయంగా అంచనావేసి, ఆ నిష్పత్తిలో మంత్రులను నియమించే సంప్రదాయం మన దేశంలో లేనేలేదు:- హేతువాదానికి విరుద్ధమైన కారణాలను పురస్కరించుకుని మంత్రులను భారీ సంఖ్యలో నియమిస్తూ ఉంటారు:- అగ్రశ్రేణి క్యాబినెట్‌హోదా అమాత్యులను మినహాయిస్తే మధ్యశ్రేణి, అట్టడుగుశ్రేణి మంత్రులకు చేయడానికి పని అంతగా ఉండదు:- బొత్తిగా పనిలేని మంత్రులకు ఉదాహరణలుకూడాఉన్నాయి:- అందుకనే అలాటి మాన్యులు కాలక్షేపంకోసం దేశసంచారం చేస్తూ పునాదిరాళ్లు మొదలైనవి పాతుతూ, ప్రారంభోత్సవాలకు రిబ్బన్లు తత్తరిస్తూ అదంతా సవలక్షియగా భావించి సంతోషిస్తుంటారు:- ప్రజలతో ప్రత్యక్ష సంబంధం పెట్టుకోవడం కోసం పర్యటనలు అవసరమంటుంటారు:- ప్రజాస్వామ్య సిద్ధాంత రీత్యా అదినిజమే:-అదేవిధంగా కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ కమిటీల అగత్యం ఎంతైనా ఉన్నది:- ఐతే, స్పష్టమైన పాలసీలూ, విధానాలూ, ఆదేశికసూత్రాలూ కొరవడినప్పుడు, ఏశ్రేణివారికి తగిన బాధ్యతలు ఆ శ్రేణి వారికి అప్పగిస్తూ అంతిమ నిర్ణయాలు తీసుకునే అధికారాలుకూడా ఇచ్చినప్పుడే కమిటీల ద్వారా సత్ఫలితాలు వస్తాయి:- సర్వాధికారాలూ, ఒకే గుప్పిటిలో ఉన్ననాడు కమిటీలు అలంకార ప్రాయంగా మిగిలిపోతాయి:-

జంటనగరాల రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16

జంటనగరాలలోని రోడ్ల అభివృద్ధికి బాధ్యత నిర్వహణకు ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. ఆర్. కృష్ణమూర్తి సూచించారు

స్థానిక ఇంజనీయర్ల ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటయిన ఒక సమావేశంలో మాట్లాడుతూ, బహుళపన్ను, రజిస్ట్రేషన్ బాధ్యతలను ఈ సంస్థకు అప్పగించడమే కాకుండా, మున్సిపాలిటీలూ 'రోడ్డుసెస్సు' వసూలుచేసి ఇవ్వాలని ఆయన అన్నారు

పాకిస్తాన్ నాయకులకు స్వరణ్‌సింగ్ హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

అమ్మోనిసాలా అని ప్రశ్నించగా ఒకరు ఒక పనిచేసే ఇతరులు అదే పని చేయడం న్యాయమవుతుందని మాకు భావించడం లేదని ఆయన అన్నారు.

హిందూ మహాసముద్రంలో ఎవ్వరు స్థావరాలేర్పాటు చేయడానికి నా మేము అంగీకరించమని శ్రీ స్వరణ్ స్పష్టం చేశారు

డీగోగార్షియా సమస్యను అక్కడి రాజ్య సమితిక సవేదిస్తారా అని ప్రశ్నించగా ఏదో రూపంలో అది ప్రపంచ సంస్థలో చర్చకు వచ్చి తీరుతుందని భారత విదేశాంగ మంత్రి అన్నారు

బంగ్లాదేశ్ ప్రధాని షేఖ్ ముజిబుర్ రహమన్ రెండు మాసాలలో భారత దేశ పర్యటనకు రాగలరని శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటించారు.

కలకత్తాలో జనపనార మిల్లుల కార్మికుల సమ్మె విరమణ

కలకత్తా, ఫిబ్రవరి 15 (పి.టి.ఐ)

ఇక్కడ జూట్ మిల్లుల కార్మికులు గత 33 రోజులుగా కొనసాగిస్తున్న సమ్మెను యాజమాన్యంతో ఒప్పందం కుదిరిన సందర్భంగా నేటి సాయంత్రం విరమించారు

ఈ ఒప్పందానికి సంబంధించిన షరతులను గురించి పశ్చిమ బంగాల్ ప్రభుత్వం బి.పి.టి యు సి అధ్యక్షుడు శ్రీఅబిరాయ్‌కు రాసిన లేఖలో తెలియజేసింది. రామానగర్ దగ్గర జరిగిన సభలో జూట్ మిల్లుల కార్మికులు ఈ షరతులకు సమ్మతించారు.

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ గోపాల్‌దాస్ నాగ పంపిన ప్రభుత్వ లేఖను, ఇతరహామీలను గురించి సమ్మెను నిర్వహించిన ఆరు జాతీయ కార్మిక సంఘాల నాయకులు చర్చించిన పిదప సమ్మెను విరమిస్తున్నట్టు సభలో ప్రకటించారు.

అంగారక గ్రహానికి ప్రయోగించిన రోదసినౌక వైఫల్యం

మాస్కో, ఫిబ్రవరి 15 (ఎ.ఎన్.పి)

అంగారక గ్రహానికి క్రిందటి వేసవిలో సోవియట్ యూనియన్ ప్రయోగించిన రోదసినౌక అంగారకునిచుట్టూ పరిభ్రమించవలసిన తన్నులో ప్రవేశించలేదని సోవియట్ వార్తాసంస్థ "టాస్" ప్రకటించినది.

ఈ రోదసినౌకను జూలై 21న ప్రయోగించారు, అంగారక గ్రహం సమీపించినప్పుడు రోదసినౌక వేగాన్ని తగ్గించే సాధనం పనిచేయలేదు. గ్రహానికి 3200 కిలోమీటర్ల దూరంనుండి రోదసినౌక తన్నులో ప్రవేశించకుండా ముందుకు వెళ్లిపోయింది.

17న 'ప్రకాశం ఖని'కి ప్రారంభోత్సవం

కొత్తగూడెం, ఫిబ్రవరి 15 (పిటిఐ)

ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఈనెల 17వ తేదీన ఇక్కడ ఒక కొత్త బొగ్గు గనికి ప్రారంభోత్సవం చేసి, దానికి "ప్రకాశం ఖని"గా నామకరణం చేస్తారు.

ముఖ్యమంత్రికి మనస్వాగతం అందించడానికి నిమిత్తం భారీయెత్తున సన్నాహాలు చేస్తున్నారు.

22 న మహబూబ్‌నగర్ కాలేజి సైన్సు ప్రదర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (పి.టి.ఐ)

ఈ నెల 22 న మహబూబ్‌నగర్‌లో జరిగే కళాశాల సైన్సు ప్రదర్శనకు రవాణా శాఖ మంత్రి జె చొక్కారావు హాజరవుతారు.

మహబూబ్‌నగర్‌కు వచ్చే ఆడ్డదారి వద్ద కొద్ది సేపు ఆగి అధికారులు అనధికారులను కలుసుకుంటారు.

కోట్లాబాద్‌లో ప్రజారోగ్య కేంద్రం క్వార్టర్స్ కు ప్రారంభోత్సవం చేసిన తర్వాత ఆదే రాత్రి హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది సమ్మె విరమణ

హైదరాబాద్ ఫిబ్రవరి 15

నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది గత 22రోజులుగా కొనసాగిస్తున్న సమ్మెను, వంతుల వారీ నిరాహార దీక్షలను నేడు విరమించారు

మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీ సల్లా చంద్రారెడ్డి, కమిటి సభ్యులు మాజీమంత్రి శ్రీ ప్రభాకర రెడ్డి, కమిటి మాజీ సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ సభ్యులు శ్రీ ఎ బాలరాజ్ ఇచ్చిన హామీపై వారు సమ్మె విరమించారు.

కర్నూలులో ఇద్దరు కోర్టు గుమాస్తాల అరెస్టు

కర్నూలు, ఫిబ్రవరి 15 (పి.టి.ఐ)

స్థానిక కోర్టులోని రికార్డుల నుండి ఒక పోనోట్ మాయమైన సందర్భంగా ఆ కోర్టులోని ఇద్దరు గుమాస్తాలనుఅరెస్టుచేసి కోర్టు నిర్బంధంలో ఉంచారు.

దర్యాప్తు కొనసాగుతోంది.

ఫింగర్ ప్రింట్ నిపుణుల సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 15

రాష్ట్ర పోలీసుశాఖ ఫింగర్ ప్రింట్ నిపుణుల సంఘం కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఎన్నికైనారు

శ్రీయుతులు హరీందర్ ప్రసాద్ (అధ్యక్షుడు) ఎ రాధాకృష్ణారెడ్డి (ఉపాధ్యక్షుడు) పి నారాయణరావు (ప్రధాన కార్యదర్శి) ఎన్. జి. శ్యామసుందర్ వి ఎస్. గుప్తారావు (సహాయకార్యదర్శులు) సయ్యద్ షా అలీ (కోశాధికారి)

శ్రీయుతులు యు. ఎస్. రంగారావు కె నరసింహమూర్తి, జి శ్రీ, వెంకట్రావు రావు (కార్యవర్గ సభ్యులు) కె కృష్ణమూర్తి (అదనపు కార్యవర్గ సభ్యులు.

బొంబాయి ఎం.ఎల్.ఏల ప్రకటన పట్ల కేరళ ముఖ్యమంత్రి విస్మయం

తిరువనంతపురం, ఫిబ్రవరి 15 (పి.టి.ఐ)

బొంబాయిలోని శివసేన కార్యకలాపాలపై కేరళ విధానసభ ఆమోదించిన తీర్మానము పట్ల బొంబాయికి చెందిన 17 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు అందోళన చెందుతూ విడుదల చేసిన సంయుక్త ప్రకటన తనకు ఆశ్చర్యాన్ని కలిగించిందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మేనన్ నేడిక్కడి అన్నారు

పిహెచ్‌డి పట్టుభద్రుల కోర్కెల పరిశీలనకు విద్యామంత్రి హామీ

హైదరాబాద్ ఫిబ్రవరి 15

ప్రభుత్వకళాశాలలో పనిచేసే పిహెచ్‌డి పట్టభద్రులు నిన్న విద్యామంత్రి, విద్యాశాఖ కార్యదర్శిని కలుసుకుని తమ కోర్కెలను గురించి విన్నవించుకున్నారు.

మంత్రి వారి కోర్కెలను సానుభూతితో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఎం ఇడి, పట్టభద్రులు ఇచ్చినట్టుగానే పిహెచ్‌డి వారికి కూడా అదనపు ఇన్‌క్రిమెంట్లు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు

నాగాల దాడిలో ఇద్దరు అధికారుల మృతి

ఇంఫాల్ ఫిబ్రవరి 15 (పి.టి.ఐ)

నాగాలాండ్‌లోని జునోబోటో వద్దనున్న ఉదయం నాగా పి దోషులు దారికాచి ఆకస్మికంగా జరిపిన దాడిలో అడిషనల్ డిప్యూటి కమిషనర్ అసిస్టెంట్ సర్కిల్ ఆఫీసర్ మృతిచెందినట్లు ఇక్కడకు వచ్చిన సమాచారం అందినది.

ఆచరణ సాధ్యమైన సూచనల అమలుకు ముఖ్యమంత్రి హామీ

(1వ పేజీ తరువాయి)

అదర్శనాపాత్రం ఉపాధ్యాయులకూ, విద్యార్థులకూ మధ్య సత్సంబంధాలు లేకపోవడం. అధ్యాపక శక్తుల సాంఘిక బాధ్యత సరిగా లేకపోవడం. బాధ్యత పాత్రలు ఇవన్నీ కారణాలని ముఖ్యమంత్రి అన్నారు ఉపాధ్యాయులకూ విద్యార్థులకు మధ్య సత్సంబంధాలు ఏర్పడితే ఈ సమస్య పరిష్కారమౌతుందని ఆయన తమ విద్యాసాన్నిహిత్యాన్ని వ్యక్తపరిచారు.

ఉపాధ్యాయుల జీతాల విషయంలో జరిగిన అన్యాయాలను గురించి పరిశీలించి పరిష్కరిస్తామని సంఘాలు. ఉపాధ్యాయులుకూడా ఈ విషయంలో తమ పైఅధికారిని మార్చుకోవాలనీ సంఘాలతరాత సంస్థను పరిష్కరించేయాలనీ తమ అభిమతమనీ, ఈ కార్యసాధనకి అంతా కృషి చేయాలనీ శ్రీ సంగారావు కోరారు.

యువజనులలో అశాంతికి ముఖ్యకారణం ఉద్యోగావకాశాలు దొరికినంత లేకపోవడమేనని. పెద్ద పెట్టుబడి పరిశ్రమలను అభివృద్ధి పరచి, ఉద్యోగావకాశాలను విస్తరింపచేయడమే ఇందుకు పరిష్కారమనీ ఆయన అన్నారు.

విద్యామంత్రి సూచన

రజతోత్సవాల సందర్భంగా ఏర్పాటైన విద్యా మహాసదస్సులను రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రారంభించారు.

ఏ దృష్టితో చూసినా, విద్య ఒక్కటే ఏ సమస్యకైనా పరిష్కారమార్గాలు కనిపిస్తుందని. శ్రీ కృష్ణారావు తమ వచనంలో అన్నారు. దేశంలోని ప్రతివయోజకుడు పతి పథకాలకార్యక్రమంలో పాల్గొనేటట్లు చేయాలనీ ఇలాచేయగలిగితే మనం ఎదుర్కొంటున్న అనేక అవరాలు తొలగిపోగలవనీ, ఇది సాధించాలంటే విద్య ఒకటేమార్గ సాధకమనీ ఆయన అన్నారు.

ఉపాధ్యాయులపట్ల తమకు సంపూర్ణమైన సానుభూతి ఉందనీ, వారికు పరిధిలోనిది వారికి సహాయపడటానికి తాము కృషి చేయగలమని మంత్రి హామీ ఇచ్చారు

విశాఖ పరిషత్ సభ్యుడు, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ పి. రామ బహ్మం స్వాగతం చెప్పారు.

విద్యాంగ పునర్నిర్మాణాన్ని ప్రతుత్వాలు తమ ప్రధమకర్తవ్యంగా భావించవలసిన తరుణం ఆసన్నమైనదని శ్రీ రాజు బ్రహ్మాండ తమ వచనంలో పేర్కొన్నారు ఈ సదస్సుకు వివిధ జిల్లాలనుండి 1500 మంది ప్రతినిధులు హాజరైనారు.

గ్రామాభివృద్ధి అధికారుల రాష్ట్రసమ్మేళనానికి ముఖ్యమంత్రి ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నూతన భవనాన్ని ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘం రజతోత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు.

గ్రామ అభివృద్ధి అధికారుల సమ్మేళనంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ రాష్ట్ర ఉపాధి కల్పన కేంద్రాలలో రజిస్టరు అయిన నిరుద్యోగులు రెండు లక్షల మంది ఉన్నారనీ, వీరందరికీ ఉపాధి అభివృద్ధి అంటే ప్రభుత్వోద్యోగాలకు ఎగబడి ప్రయోజనం లేదనీ, రాష్ట్ర పారిశ్రామికంగా అభివృద్ధి చెందినప్పుడు మాత్రమే అందరికీ ఉపాధి ఏర్పడగలుగుతుందనీ చెప్పారు.

అళ్వారుస్వామికి నగర సభలో పలువురి నివాళులు

హైదరాబాద్, ఫిబ్రవరి 15

హైదరాబాదు అభ్యుదయ రచయితల సంఘం, సికింద్రాబాదు గుమస్తాల సంఘం, దళిత్ మానవసేవా సమితి, హైదరాబాద్ నూడెంట్స్ ఫెడరేషన్, హైదరాబాద్ యూత్ ఫెడరేషన్‌ల ఆధ్వర్యాన ఇటీవల సికింద్రాబాద్‌లోని బూరుగుమహదేవ్ హాలులో "వట్టికోట ఆళ్వారుస్వామి సాహిత్యోత్సవం" జరిగింది.

హైదరాబాదు ఆరసం అధ్యక్షులు శ్రీ దాశరథి రంగాచార్య అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో శ్రీ రావి నారాయణరెడ్డి శ్రీ వి రంగపాణి శ్రీ కంకర్ల వెంటయ్య శ్రీమతి యశుమతి తాయారు ప్రసంగించారు.

శ్రీమతి తాయారు. శ్రీదాశరథి ఆళ్వారుస్వామి రచనలు ప్రజల మనిషి' 'గంగు' 'బైలోపల కరలు' అనాటి తెలంగాణా పల్లెజీవితంతోటి నిజాం వ్యతిరేక ప్రజా పోరాటాలతో ఏవిధంగా ముడిపడి ఉన్నవో వివరించారు.

శ్రీ రంగపాణి, శ్రీ వెంటయ్య పట్టుగానూ ఆళ్వారుస్వామి పదవులకోసం పాకులాడినవారు కారనీ, ప్రజా ఉద్యమాల్లో సామాన్య కార్యకర్తగా ఉంటూ అనేక జైళ్లో సభలు జరుపుతూ ప్రజల్లో రాజకీయ చైతన్యం కలగజేసేవారనీ వివరించారు.

ప్రముఖ తెలంగాణా పోరాట యోధుడు శ్రీ రావి నారాయణరెడ్డి, శ్రీ ఆళ్వారుస్వామికీ తనకుగల సాన్నిహిత్యాన్ని వివరిస్తూ ఆయన ఆనాటి ఆంధ్ర మహాసభకు తెలంగాణా పోరాటానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీకి ఎలాంటి సేవలేశారు. అనేక సంఘాల్ని నిర్మించి నిజాం పాలనకు వ్యతిరేకంగా పతిరేకంగా వాతావరణాన్ని కార్మికుల్ని సమీకరించారు. రజాకార్ల బీభత్సానికి బలైపోయిన ఎన్నో ప్రాంతాలలో ఆయనా నేనూ కలిసి తిరిగాం. అంతేగాక తెలంగాణ ఉద్యమ పూర్వాపరాలను నవలల రూపంలో ప్రజలకు అందించారు.

ఇదంతా ఆయన నమ్మిన "సామ్యవాద వ్యవస్థ" కోసం సాగించిన కృషి అని అన్నారు.

వేద విశ్వవిద్యాలయ పాఠ్యభాగంలో ఆళ్వారుస్వామి నవలను చేర్చాలనీ సికింద్రాబాద్ విద్యాసాగరులు ఆళ్వారుస్వామి జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని శ్రీ కాంతిలాల్ ప్రవేశపెట్టగా సమావేశం దానిని ఆమోదించింది.

శ్రీ దాశరథి కృష్ణమాచారి తన అగ్నిధారను ఆళ్వారుస్వామికి అంకితమిస్తూ రాసిన గేయాన్ని పఠించగా గురించి శ్రీ కాళోజీ రాసిన మరో గేయాన్ని రామారావు కొమ్మోజికి పఠించి వినిపించారు

ఆ. సం ప్రధానకార్యదర్శి శ్రీ ఏటూరి ప్రసాద్ స్వాగతవచనాలతో ప్రారంభమైన ఈసభ కార్యదర్శి కాచినేని రామారావు వందన సమర్పణతో ముగిసింది.

గుజరాత్ అసెంబ్లీ నుండి 16 మంది ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుల రాజీనామా

అహమదాబాద్, ఫిబ్రవరి 15 (పి టి ఐ)

ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చెందిన 16మంది శాసన సభ్యులు అందరికందరూ శాసన సభ్యత్వాలకు రాజీనామాలివ్వడంతో నస్పెన్షన్‌లోనున్న గుజరాత్ విధానసభను రద్దు చేయాలన్న ఆత్రద్దనకు బాగా బలం ఏర్పడింది.

పార్టి నాయకుడు శ్రీమాణిక్‌లాల్ గాంధీ స్నేహితులు కలుసుకొని రాజీనామా లేఖలను అందజేశారు. తాము తమ ఇచ్ఛాపూర్వకంగా రాజీనామా చేస్తున్నామని 15 మంది శాసనసభ్యులు స్నేహితులసమక్షంలో చెప్పారు తటుంబ సభ్యుని అస్వస్థత కారణంగా ఆల్బాలాపాయి మాత్రం రాలేదు.

నవ నిర్మాణ సమితి వారు కూడా ఇద్దరు శాసన సభ్యుల రాజీనామాలు స్వీకరించ మని అందజేసారు. వారు మొత్తం ఎనుగు కాంగ్రెస్ సభ్యులు ఇద్దరు ఇండిపెండెంట్ల రాజీనామాలు తీసుకున్నారు

పోలీసు కాల్పుల పట్ల విచారణ జరిపించడమైనా పార్టీ సభ్యత్వానికి కూడా తన రాజీనామా ఆమోదించాలని కోరుతూ ఓబా మంత్రివర్గంలో ఉన్న శ్రీ వాసుదేవ తిపాలీ శాసన సభ్యత్వానికిచ్చిన రాజీనామాతో పాటు ఒక లేఖ వ్రాసి జి పి సి సి అధ్యక్షునికి పంపారు.

బలవంతంగా శాసనసభ్యులచేత రాజీనామాలు చేయించడాన్ని ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ మనుభాయిదాస్ పటేల్ విజ్ఞప్తి చేశారు.

జునాగఢ్‌లో జన సమూహం హింసాత్మకంగా తలపడగా 14 గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

శాసనసభ్యులపై దాడులు జరుగడం బెదరించడంవంటి చర్యలకు పూనుకోవద్దని సర్వోదయ నాయకులు శ్రీ అయ్యపాశాల నారాయణ్, శ్రీ కనిశంకర్ మహారాష్ట్ర గుజరాత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాంతియుత పద్ధతులను విడనాడితే ఉద్యమం దెబ్బతినగలదని వారు హెచ్చరించారు.

రిక్షాలో పోతున్న ప్రయాణికుని నుండి మనీపర్సు దోపిడీ

హైదరాబాద్, ఫిబ్రవరి 15

గుంటూరులో గత ఆదివారం తెలంగాణ ముందు రిక్షాలో పోతున్న ఒక ప్రయాణికుడిని ఇద్దరుదుండగులు బలవంతంగా ఆపి అతని వద్దనున్న పర్సును గుంజుకొని పారిపోయారు పోలీసులు వారిని పట్టుకొని అరిసులేసి పర్సును అందున్న 50 రూపాయల డబ్బును ఆ ప్రయాణికునికి తిరిగి అందజేశారు.

జూనియర్ డాక్టర్లకు తెలంగాణా అసిస్టెంట్ సర్జన్ల మద్దతు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15

జూనియర్ డాక్టర్ల న్యాయమైన కోర్కెలకు మద్దతు ప్రకటించాలని తెలంగాణా సివిల్ అసిస్టెంట్ సర్జన్లు నిన్న విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా సివిల్ అసిస్టెంట్ సర్జన్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ డి శివప్రసాదరావు నిన్న ఒక ప్రకటనచేస్తూ జూనియర్ డాక్టర్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

రేనియామం పైరిట్ దరఖాస్తు కొట్టివేత

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15 (పి టి ఐ)

భారత ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ ఎ. ఎన్. రే నియామకం చెల్లదనే రిట్ దరఖాస్తులను ఢిల్లీ హైకోర్టు నేడు కొట్టివేసినది

పాదమిక అభ్యంతరాలను పురస్కరించుకొని రిట్ దరఖాస్తులను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తమ నిర్ణయానికి మూడు కారణాలు చెప్పినది.

కోవారంటో రిట్‌కు సంబంధించిన వ్యవహారంలో ప్రధాన న్యాయమూర్తిని నియమించే సమర్థత ఉచితాలు ప్రసక్తి రాదని కోర్టు అభిప్రాయపడినది.

రాజ్యాంగంలోని 124 (2) ఆర్టికల్ ప్రకారం సీనియారిటీని పాటించితీరాలనే దాన్ని గురించి కోర్టు తమ అభిప్రాయం చెబుతూ ఈ సిద్ధాంతానికి అనుగుణంగా వెంటనే మళ్ళీ శ్రీ రే ప్రధాన న్యాయమూర్తిగా నియమించబడంటానికి ఇప్పుడు సీనియారిటి కలిగి ఉన్నారు గనుక ఆయనను వెంటనే మళ్ళీ నియమించవచ్చు గనుక కోర్టు ఏ రిట్ జారీచేసినా అది నిష్ప్రయోజనమవుతుందని పేర్కొన్నది. అందువేత ఏ రిట్ జారీచేయడం లేదనికూడా ప్రకటించినది

ఐదుగురు న్యాయమూర్తులు ఇచ్చిన ఈ తీర్పును మరో న్యాయమూర్తి శ్రీ యస్ ఎన్. అంతే వదిలారు ఇంకా ఇద్దరు శ్రీయుతులు జగదీశ్ సింగ్. ఎన్. ఎన్. శంకర్ ఏ యస్. దేశపాండే ప్రకాశ్ నారాయణ

ఈ రిట్ దరఖాస్తులను శ్రీ అలన్‌పాల్ మరి ముగ్గురు వాదులుచేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక అభ్యంతరాలను లేవదీసినది.

నేడు తీర్పు ఈ ప్రాథమిక అభ్యంతరాలపై ఇచ్చినదే 40 పేజీల ఈ తీర్పును చదవడం పూర్తిఅయిన వెంటనే దరఖాస్తుదారులలో ముఖ్యుడైన శ్రీ అలన్‌పాల్ లేచి తాను ఈ తీర్పుపై సుప్రీం కోర్టుకు అపీలు చేయదలచాలనని కోర్టుకు విన్నవించుకున్నారు.

దక్షిణమధ్య రైల్వే పౌర సంబంధాల శాఖ ప్రధాన అధికారిగా ఎ. సుందరం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 15

శ్రీ అలంకార సుందరం, దక్షిణమధ్య రైల్వే పౌర సంబంధాల ప్రధానాధికారిగా నిన్న ఇక్కడ పదవీ బాధ్యతలు స్వీకరించారు.

బహిష్కరించిన 10 మంది విద్యార్థులకు పునఃప్రవేశం

ఉస్మానియా కళాశాలల విద్యార్థుల అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (పి. టి. ఐ)

గత డిసెంబరులో ఉస్మానియా యూనివర్సిటి కాంపస్‌లో రెండువర్గాల విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరికి తీవ్ర గాయాలు తగిలిన సందర్భంగా యూనివర్సిటి నుండి బహిష్కరించిన 10 మంది విద్యార్థులను తిరిగి చేర్చుకోవాలని కోరుతూ యూనివర్

ఏడుపాయల జాతర

మెదక్, ఫిబ్రవరి 16

ఏడుపాయల జాతర ఈ నెల 19 వ తేదీన ప్రారంభమై 24 వ తేదీ వరకు జరుగుతుంది.

మెదక్ మునిసిపాలిటీలోని నగాసాన్‌పల్లి గ్రామ సమీపంలో ఈ జాతర జరుగుతుంది.

దేవి దర్శనం చేసుకోడానికి సమీప ప్రాంతాల్నుంచి, కర్ణాటక జిల్లాల నుండికూడా భక్తులు ఇక్కడికి వస్తారు.

అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ గురుతేజ్‌సింగ్ అధ్యక్షతన 11 వ తేదీన జరిగిన అధికారులు, అనధికారుల సమావేశంలో జాతర సందర్భంగా కల్పించవలసిన సౌకర్యాల విషయమై నిర్ణయాలు గైకొన్నారు.

ప్రకటన

హైదరాబాద్‌లో ఉస్మానియా మెడికల్ కాలేజి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో సయింట్ లేకుండా ఒక సంవత్సరంపాటు లేబరేటరీ అటెండెంట్స్ ట్రెయినింగ్ కోర్సును పొందదలచిన తెలంగాణా ప్రాంతీయులు అడ్మిషనుకోసం దరఖాస్తులు పంపుకోవచ్చును ఈకోర్సుకు అడుసీటు మాత్రమే వున్నాయి. కోర్సును విజయవంతంగా పూర్తిచేసుకున్న తర్వాత కనీసం సంవత్సరాలపాటు సివిల్ లేక మిలిటరీ సర్వీసులో కేంద్ర లేక రాష్ట్ర ప్రభుత్వం క్రింద పనిచేయగలనని హామీనిస్తూ, ఎన్నుకోబడిన అభ్యర్థులు రు 60/-కు ఒక ఒప్పందం వ్రాసి ఇవ్వాలి. ఏకారణం చేత నైనా శిక్షణనుంచి మానుకున్న పక్షంలో గాని లేక తొలగించబడిన పక్షంలోగాని ఒప్పందంలో పేర్కొన్న మొత్తంలో కొంత భాగాన్నిగాని లేక పూర్తిగాగాని అభ్యర్థి చెల్లించాలని అడిగే హక్కు ప్రభుత్వానికి వున్నది.

యోగ్యతలు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిగణించిన విశ్వవిద్యాలయంగాని, బోర్డుగాని నిర్వహించిన హెచ్. ఎస్. సి లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానితో సమానమైన పరీక్షలోగాని ఉత్తీర్ణులై వుండాలి

వయస్సు: 30-6-1974 తేదీనాటికి 16 సంవత్సరాలకు లోపు 25 సంవత్సరాలకు మించి వుండరాదు.

నిర్ణీత దరఖాస్తులను క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా రు. 1/- చెల్లించి ప్రిన్సిపాల్ కార్యాలయం, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఉస్మానియా మెడికల్ కాలేజి (హెల్త్ డిపార్టుమెంట్) రెసిడెన్సి, హైదరాబాద్ చిరునామా నుంచి 28-2-1974 తేదీలోగా పొందవచ్చును. అభ్యర్థులను ఇంటర్‌వ్యూ కోసం పిలిచేటప్పుడు స్వంత ఖర్చులపై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాద్ చిరునామాకు హాజరుకావాలి

(సం) ఎస్ రామచంద్రరావు
ప్రిన్సిపాల్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాద్

(DIPR & T-1315)

ప్రకటన

హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో సయింట్ లేకుండా ఒక సంవత్సరంపాటు లేబరేటరీ టెక్నీషియన్స్ కోర్సును పొందదలచిన తెలంగాణా ప్రాంతీయులు అడ్మిషనుకోసం దరఖాస్తులు పంపుకోవచ్చును. ఈ కోర్సుకు ఆరుసీటు మాత్రమేవున్నాయి. కోర్సును విజయవంతంగా పూర్తిచేసుకున్న తర్వాత కనీసం సంవత్సరాలపాటు సివిల్ లేక మిలిటరీ సర్వీసులో కేంద్ర లేక రాష్ట్ర ప్రభుత్వం క్రింద పనిచేయగలనని హామీనిస్తూ, ఎన్నుకోబడిన అభ్యర్థులు రు 60/-కు ఒక ఒప్పందం వ్రాసిఇవ్వాలి. ఏకారణం చేత నైనా శిక్షణనుంచి మానుకున్న పక్షంలో గాని లేక తొలగించబడిన పక్షంలోగాని ఒప్పందంలో పేర్కొన్న మొత్తంలో కొంత భాగాన్నిగాని లేక పూర్తిగాగాని అభ్యర్థి చెల్లించాలని అడిగే హక్కు ప్రభుత్వానికి వున్నది.

యోగ్యతలు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిగణించిన విశ్వవిద్యాలయంగాని, బోర్డుగాని నిర్వహించిన హెచ్. ఎస్. సి లేక దానితో సమానమైన పరీక్షలోగాని ఉత్తీర్ణులై వుండాలి. ఉన్నత విద్యార్హతలున్నవారికి లేక పరిగణనపొందిన ఏ సంస్థయినా ఇచ్చిన లేబరేటరీ అటెండెంట్స్ ట్రెయినింగ్ కోర్సు సర్టిఫికేటుగలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

వయస్సు: 30-6-1974 తేదీ నాటికి 18 సంవత్సరాలకులోపు 25 సంవత్సరాలకుమించి వుండరాదు.

నిర్ణీత దరఖాస్తులను కాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా రు. 1/- చెల్లించి ప్రిన్సిపాల్ కార్యాలయం, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఉస్మానియా మెడికల్ కాలేజి (హెల్త్ డిపార్టుమెంట్) రెసిడెన్సి హైదరాబాద్ చిరునామానుంచి 28-2-1974 తేదీలోగాపొందవచ్చును. అభ్యర్థులను ఇంటర్‌వ్యూ కోసం పిలిచేటప్పుడు స్వంతఖర్చులపై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాద్ చిరునామాలో హాజరుకావాలి.

(సం) ఎస్ రామచంద్రరావు
ప్రిన్సిపాల్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాద్.

(DIPR & T-/1316)

ఔషధపరిశోధనాభివృద్ధి మార్గాల సూచనకు ఉన్నతాధికార కమిటి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 (పి.టి.ఐ.)

మందుల పరిశోధనాభివృద్ధిని పరిశీలించి ఎక్కువగా ఉపయోగించే మందుల ధరలను తగ్గించేమార్గాలను సూచించే నిమిత్తం ప్రభుత్వం ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేసింది

